# పారిశుద్ధ్యంపై మూడవ దక్షిణాసియా సదస్సు (ఎస్ఎసిఒఎస్ఎఎన్)
# "గౌరవం మరియు ఆరోగ్యం కోసం పారిశుద్ధ్యం"
# నవంబర్ 16-21, 2008, విజ్ఞాన్ భవన్, న్యూఢిల్లీ, ఇండియా

## ఢిల్లీ ప్రకటన

న్యూఢిల్లీలో 2008, నవంబర్ 16 నుంచి 21 వరకు నిర్వహించిన పారిశుద్ధ్యంపై మూడవ దక్షిణాసియా సదస్సులో (ఎస్ఎసిఒఎస్ఎఎన్ – III) పాల్గొన్న ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, మాల్దీవులు, నేపాల్, పాకిస్తాన్ మరియు శ్రీలంకలకు చెందిన ప్రతినిధులకు నాయకత్వం వహించిన మేము మరియు హాజరయిన మంత్రులు, ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాధికార్లు, వృత్తి నిపుణులు, విద్యావేత్తలు, పౌర సమాజాలు, ప్రభుత్వేతర మరియు సామాజిక సంస్థలు, అభివృద్ధి భాగస్వాములు మరియు ప్రైవేటు రంగానికి చెందినవారు :

1. పారిశుద్ధ్యం మరియు రక్షిత మంచినీరు అందుబాటులోకి తీసుకురావడమనేది ప్రాథమిక హక్కని మరియు పారిశుద్ధ్యానికి జాతీయ స్థాయిలో తప్పనిసరిగా ప్రాధాన్యతనివ్వాలని గుర్తించాము.

2 ఈ సదస్సులో పాల్గొన్న దక్షిణాసియా దేశాల్లో పారిశుద్ధ్యానికి సంబంధించి జాతీయ మరియు మిలియనియం అభివృద్ధి లక్ష్యాలను (ఎండిజిలు) నిర్ధారిత కాలావధుల్లో సాధించాలని ధృవపరచాము.

3 మన దేశాల్లోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలకు చెందిన సమాజాల్లో సుస్థిరమైన సంపూర్ణ పారిశుధ్య సాధన సాధ్యమేనని సదస్సు గట్టిగా పేర్కొన్నది. ఢాకాలో జరిగిన ఎస్ఎసిఒఎస్ఎఎన్ – I (2003) సదస్సులోను, ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్ఎసిఒఎస్ఎఎన్ – II (2006) సదస్సులో కూడా దీన్నే ప్రధాన లక్ష్యంగా నొక్కి చెప్పడం జరిగింది.

4. మా పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించేందుకు గృహాలు, స్థానిక, ఉప–జాతీయ మరియు జాతీయ స్థాయిల్లో చేపట్టాల్సిన చర్యల పట్ల శ్రద్ధవహిస్తామని మరియు అందుకోసం ఈదిగువ పేర్కొన్న సూత్రాలకు మేం కట్టుబడి వున్నామని పునరుద్ఘాటిస్తున్నాం:

   ఎ. ప్రస్తుత మరియు రాబోయే తరాలవారు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని, స్వచ్ఛమైన గాలి, మరియు నేల, నీటి వనరులను ఆనుభవించే హామీనిస్తున్నాం.

   బి. పారిశుద్ధ్య లక్ష్యాన్ని సాధించాలంటే అన్ని స్థాయిల్లో ముఖ్యంగా స్థానిక ప్రభుత్వాలు, కమ్యూనిటీలు మరియు అట్టడుగుస్థాయిలోని ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారానే సాధ్యమవుతుంది.

   సి. పారిశుద్ధ్యాన్ని కేవలం మౌలికసదుపాయంగానో లేక ఆర్థిక సవాలుగానో చూడకూడదు.

కానీ దీనికి ఒక ప్రభావయుతమైన విధానం అవపరం. అలవాట్లలో మార్పులు తీసుకొని రావడానికి సంస్థాపరమైన మరియు ఆర్థిక ప్రోత్సాహకాలను అందజేయడం, మతపెద్దలు, కమ్యూనిటీలు, సంస్థలు (ఉదా:పాఠశాలలు తదితరాలు), స్థానిక ప్రభుత్వాలు మరియు సేవలను అందించేవారి సహాయ సహకారాలు పొందడం అవసరం. అంతేకాకుండా సామర్థ్యాలను పెంచడం మరియు సమీకరించడంలో జవాబుదారీతనం, అమలు మరియు నిర్వహణ మొదలైనవి కూడా చాలా అవసరం.

డి. పారిశుద్ధ్యాన్ని పూర్తి స్థాయి చక్రగతిన సాగించే ఆలోచనలను పెంపొందించి, అందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలి. సురక్షితంగా వాహనాల్లో తరలింపు మరియు పారిశుద్ధ్య వ్యర్థ పదార్థాలు/ ద్రవ మరియు ఘన వ్యర్థ పదార్థాలను (భూమి మరియు నీటి వనరులపై దుష్ప్రభావాన్ని చూపని ద్రావణాలను) తిరిగి వినియోగించడం, వీటన్నింటితోపాటు ఆరోగ్య అలవాట్లను కూడా తెలియజెప్పడం.

ఇ. కొన్ని రకాల పారిశుద్ధ్య సేవలను అందుబాటులో వుంచి వాటిల్లో ఏదో ఒకటి ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించడం. ప్రాథమిక పారిశుద్ధ్య సదుపాయాలు అందరికీ అందుబాటులో వుండేలా తగిన బడ్జెట్ విధానాలను రూపకల్పన చేయడం. కమ్యూనిటీ ప్రజలు, స్వామిత్వం భాగస్వామ్యం, నిర్ణయం తీసుకునే అధికారం మరియు పాలుపంచుకునేలా ఈ విధానాన్ని రూపొందించడం.

ఎఫ్. పేదలు మరియు మురికివాడల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తగిన ప్రోత్సాహకాలు మరియు మద్దతునివ్వడం.:

జి. మహిళలు, బలహీనుల అవసరాలు వారి సమస్యల పరిష్కారానికి (ఉదా: శిశువులు, పిల్లలు ముఖ్యంగా ఆడపిల్లలు, వృద్ధులు మరియు శారీరక, మానసిక వికలాంగులు) అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. సృజనాత్మక కార్యక్రమాలు ఉదాహరణకు, స్వయం సహాయక గ్రూపులు, సూక్ష్మ ఆర్థిక విధానం వంటివాటికి మంచి ప్రాచుర్యం కల్పించాలి.

హెచ్. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారు గ్రూపులుగా ఏర్పడేందుకు ప్రోత్సహించాలి. పారిశుద్ధ్యం మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

ఐ. మహిళల ప్రత్యేక పారిశుద్ధ్య అవసరాలను (ఉదా: రుతుక్రమంలో ఆరోగ్య నిర్వహణ) కూడా ప్రణాళిక, అమలు, నిర్వహణ కార్యక్రమాలతో సమన్వయ పరచి, వీటి ఫలితాలను ఎప్పటికప్పుడు గణించాలి. సమాజంలో పారిశుద్ధ్యం మరియు ఆరోగ్య నిర్వహణలో మహిళల పాత్రను మరింతగా విస్తరింపజేయాలి.

జె. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రోత్సాహమివ్వాలి. ఉదాహరణకు బాలురు మరియు బాలికలకు ప్రత్యేక సదుపాయాలు, రక్షిత మంచినీరు మరియు పిల్లలకు అనుకూలంగా వుండే సౌకర్యాలను కల్పించాలి. పాఠశాల విద్యా ప్రణాళికలో ఆరోగ్యానికి సంబంధించిన విద్యను ప్రవేశపెట్టాలి. దీనిద్వారా పరిశుభ్రత అలవాట్లే కాకుండా కల్పించిన సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోగలుగుతారు.

కె. సామర్థ్యాల వృద్ధి, మంచి అలవాట్లను పరస్పరం పంచుకోవడం, స్వతంత్ర వ్యవస్థలకు మద్దతిచ్చేందుకు వీలుగా సభ్య దేశాల మధ్య సహకారాన్ని బలపరచుకోవాలి.

ఎల్. ప్రవర్తనల్లో మార్పులకు సంబంధించిన సమాచారాన్ని పరస్పరం సమర్థవంతంగా ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన మరియు స్వచ్ఛమైన వాతావరణాన్ని మరియు మంచి పరిశుభ్రతా ప్రవర్తనలను ప్రోత్సహించవచ్చు. ఇందుకోసం మీడియా మరియు సమాచార పౌర సంబంధాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి.

ఎం. పారిశుద్ధ్య మరియు పరిశుభ్రత అవసరాలను ఆరోగ్యం, విద్య మరియు సంబంధిత ఇతర విధానాలతో సమన్వయ పరచి, రూపొందించిన నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయాలి.

ఎన్. మానవ వ్యర్థాలు మరియు ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాలను (ఇంధనంగా మార్చడంతో సహా) "తిరిగి వినియోగించడం మరియు రీసైకిల్" విధానాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానానికి (ఉదా: తక్కువ నీరు లేదా అసలు నీరు అవసరంలేని) తగిన మద్దతివ్వాలి.

ఒ. ప్రైవేటు సెక్టార్‌తో ( మరుగుదొడ్ల సంఘాలు మరియు పారిశుద్ధ్య సామాన్లకు సంబంధించిన గ్రూపులు మరియు సేవలు అందజేసేవారు) సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడం. దీని ద్వారా పర్యావరణానికి హాని కలిగించని, తేలికగా అందుబాటులో వుండే మరియు తక్కువ ఖర్చుతో కూడిన పారిశుద్ధ్య ప్రమాణాలు, సాంకేతికతలు మరియు ఉత్పత్తులు, వృద్ధిచేయడం.

పి. ఇక పట్టణ ప్రాంతాలకు వస్తే, మొత్తం పట్టణ ప్రాంతాన్ని సమన్వయ పరుస్తూ మానవ వ్యర్థ పదార్థాలు (నిర్వహణ మరియు వినియోగం) మరియు ఇతర ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాల (వైద్య, పారిశ్రామిక మరియు వాణిజ్య పరమైన వ్యర్థ పదార్థాలు) సురక్షిత నిర్వహణకోసం ఒక ఒక విధానాన్ని రూపొందించడం.

క్యు. పట్టణ ప్రాంత పేదలు ముఖ్యంగా మురికివాడల్లో నివసించేవారికి సురక్షితమైన పారిశుద్ధ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం. ఇది పట్టణ వ్యాప్తంగా చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా వుండాలి.

ఆర్. పారిశుద్ధ్య పనిలో నిమగ్నమయి వుండేవారి సంక్లిష్టమైన పాత్రను గుర్తించి వారి గౌరవాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

**కార్యాచరణ కమిటీలు**

అంతర్జాతీయ పారిశుద్ధ్య సంవత్సరంగా ప్రకటించిన 2008లో పారిశుద్ధ్యానికి సంబంధించి జాతీయ మరియు మిలియనియం అభివృద్ధి లక్ష్యాలను, నిర్ధారిత కాలంలో సాధించడంకోసం దిగువ పేర్కొన్న చర్యలను తీసుకొనేందుకు మేం నిబద్ధులమై వున్నాం:

1. ప్రాంతీయ, జాతీయ, ఉప-జాతీయ మరియు స్థానిక స్థాయిల్లో పారిశుద్ధ్య విధానానికి సుస్థిరమైన కదలికను కొనసాగించేందుకు అవసరమైన చైతన్యాన్ని మరియు మద్దతును ఎప్పటికప్పుడు అందించడం. ఇందుకోసం అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, మానవ వనరులు మరియు అమలును అవిచ్ఛిన్నంగా కొనసాగించడం.

2.సుస్థిరంగా పారిశుద్ధ్య పరిష్కారాలను సాధించేందుకు వీలుగా సామాజిక యత్నాలను బలోపేతం చేయడం, స్థానిక ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజనులు మరియు కమ్యూనిటీ గ్రూపుల సామర్థ్యాలను వృద్ధి చేయడం ద్వారా వారు పరస్పరం కలిసి పనిచేసేందుకు ప్రోత్సహించడం.

3. పారిశుద్ధ్య పనిలో వుండే సిబ్బందికి వృత్తి పరమైన గౌరవానికి హామీ యివ్వడం, వారి ప్రొఫైల్ మరియు పని చేసే వాతావరణాన్ని మెరుగుపరచడం.

4. ఆరోగ్యం, గౌరవం మరియు సమాజంలోని సభ్యులందరి –పసిపిల్లలు, బాలికలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులకు – భద్రతకు, పారిశుద్ధ్యాన్ని ఒక అభివృద్ధి కారకంగా ప్రాధాన్యత కలిగించడం.

5. వివిధ విభాగాలు, మంత్రిత్వశాఖలు/డిపార్ట్‌మెంట్లు, సంస్థలు, (ప్రైవేటు, గృహాలు, పాఠశాలలు, సమాజం, ప్రజలు), సామాజిక రాజకీయ రంగాలకు పారిశుద్ధ్యమనేది ఒక ప్రధాన స్రవంతిగా వున్నది. అందువల్ల పారిశుద్ధ్యం ఒకరికని కాదు, ప్రతి ఒక్కరికీ సంబంధించింది. అందువల్ల ఆయా రంగాలవారు వారివారి కార్యక్రమాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధ్యాన్యతనివ్వాలి. ( ఉదా: రైల్వేలు లేదా పర్యాటక ఏజెన్సీలు వారి కార్యక్రమాల్లో భాగంగా పారిశుద్ధ్య సౌకర్యాలకు ప్రాధాన్యతనివ్వాలి)

6. అత్యవసర సమయాలు, ప్రకృతి వైపరీత్యాలు, మరియు ప్రత్యేకత కలిగిన ప్రాంతాలు/ ఏ గ్రూపు ప్రజలైనా తాత్కాలికంగా నివాసిత ప్రదేశాన్ని మార్చినప్పుడు పారిశుద్ధ్య అమలు విధానాలు, పద్ధతులు మరియు వ్యవస్థలను వృద్ధి చేయడం.

7. పారిశుద్ధ్యంపై ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావాలను గుర్తించి వాటిని తొలగించేందుకు మరియు వాటికి అనుకూలమైన వ్యూహాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి చేయడం

8. స్థానిక పరిస్థితులు, ప్రాధాన్యతలు, వనరులను బట్టి వాస్తవ పరిష్కారాలను సాధించేందుకు వీలుగా విభిన్న పారిశుద్ధ్య విధానాలను అందుబాటులో వుంచడం.

9. సభ్య దేశాల్లో పనిచేస్తున్న వర్కింగ్ గ్రూపు సభ్యులు నియమిత కాలావధుల్లో సమావేశమయి పారిశుద్ధ్యానికి సంబంధించిన పరిశోధన, అభివృద్ధి, సహాయ సహకారాలు, సృజనాత్మకతలను, అనుభవాలను, నైపుణ్యాలను పరస్పరం పంచుకోవాలి. దీనివల్ల ఆయా దేశాలకు చెందిన ఏజెన్సీలు, వర్కింగ్ గ్రూపు సభ్యుల మధ్య మంచి అవగాహన పెరుగుతుంది.

10. 2009–11 ప్రణాళికా కాలంలో సభ్య దేశాలు “ దక్షిణాసియాలో పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన రోడ్ మ్యాప్‌ల” రూపకల్పన సాగించే సమయంలో పరస్పరం చర్చించుకోవాలని సూచన.

మూడు ఎస్ఎసిఒఎస్ఎఎన్‌ల ద్వారా పొందిన కదలికను 2010లో శ్రీలంకలోను 2012లో నేపాల్‌లో నిర్వహించే సదస్సుల్లో కొనసాగిస్తాం.

ఎస్ఎసిఒఎస్ఎఎన్ – III సదస్సును విజయవంతం చేసినందుకు భారత ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం.

## ప్రి-సాకోసాన్ పౌర సమాజ సదస్సుకు ముందు ప్రకటన

# తక్షణ చర్యలకోసం మా డిమాండ్లు

దక్షిణాసియా స్వచ్ఛమైన నీటి నెట్‌వర్క్ (ఎఫ్ఎఎన్ఎస్ఎ (ఫాన్సా)) , నీరు మరియు నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య సహకార మండలి (డబ్ల్యు ఎస్ఎస్‌సిసి)లు సంయుక్తంగా న్యూఢిల్లీలో 2008, నవంబర్ 16 నుంచి 17 వరకు నిర్వహించిన ప్రి సాకోసాన్ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులం. ఇందులో ఆఫ్ఘనిస్తాన్, బాంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, మాల్దీవులు, నేపాల్, పాకిస్తాన్ మరియు శ్రీలంకలకు చెందిన వివిధ ఎన్‌జిఒలు, సిబిఒలు, ప్రాథమిక స్థాయిల్లో పనిచేసే ప్రతినిధులు, మరియు పౌర సమాజ సంఘాలవారు పాల్గొన్నారు. మేమంతా ఈ దిగువ పేర్కొన్న ప్రకటనను ఎస్ఎసిఒఎస్ఎఎన్ – III సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధులకు సమర్పిస్తున్నాం.

దక్షిణాసియాలో పారిశుద్ధ్య సమస్య విపరీతంగా వున్నది. ఎస్ఎసిఒఎస్ఎఎన్ – II సదస్సు జరిగిన తర్వాత రెండేళ్ళ కాలంలోనే ఈ ప్రాంతంలో పదిలక్షలమంది చిన్నారులు డయేరియాతో మృతి చెందారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా వున్నదో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు దక్షిణాసియాలో దాదాపు ఒక బిలియన్ మంది ప్రజలు అరకొర సేవలు లేదా అసలు సేవలు అందుబాటులో లేని దుర్భర స్థితిలో వున్నారు. ప్రజలు గౌరవప్రదంగా ఆరోగ్యకరమైన జీవనాన్ని గడిపే హక్కును కోల్పోతున్నారని పైన వివరించిన ఉదాహరణ స్పష్టం చేస్తున్నది.

2003లో బాంగ్లాదేశ్‌లో సాకోసాన్ సంస్థను మొట్టమొదటిసారిగా నెలకొల్పిన తర్వాత, దక్షిణాసియా దేశాలకు చెందిన ప్రభుత్వాలు పారిశుద్ధ్యంపై ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను చేపడతామంటూ మంత్రిత్వస్థాయిలో ప్రకటించాయి. ఈ వాగ్దానాన్ని గౌరవించాల్సిందే. ఇదే సమయంలో రాజకీయంగా మరింత నిబద్ధత అవసరమని మా ఉద్దేశం. పారిశుద్ధ్య రంగంలో సమన్వయం, భాగస్వామ్యం, ఉత్తమ నిర్వహణ మరింత అవసరం. ఈ రంగంలో కొంత అభివృద్ధి జరిగిందని మేం అంగీకరిస్తున్నాం. కానీ ఇదే సమయంలో ఇది మరింత వేగవంతం చేయాల్సిన అవసరం వున్నదని భావిస్తున్నాం. మానవుల ప్రాణాలకు ముప్పు తెస్తున్న ఈ పారిశుద్ధ్య సంక్షోభాన్ని మామూలుగా తీసుకోవడానికి వీల్లేదు.

పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రతా సేవలు అధిక సంఖ్యలో ప్రజలకు అందుబాటులోకి రావాలంటే, మేం గుర్తించిన ముఖ్యమైన ఎనిమిది సమస్యలను ఈ దిగువన వివరిస్తున్నాం. వీటిని అమలుపరిస్తే అధికశాతం మంది ప్రజలు సుస్థిరాభివృద్ధి పథంలో పయనిస్తారనడంలో ఏమాత్రం సందేహంలేదు.

**నమూనాల సృష్టి, నూతన ఆవిష్కరణలు మరియు మంచి అలవాట్లను ప్రదర్శించడం వంటి కార్యకలాపాల్లో , సమాజంలోని ప్రజలు, ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు మరియు ప్రైవేటు సంస్థలతో మమేకమై పనిచేయడానికి మేం నిబద్ధులమై వున్నాం.**

**పారిశుద్ధ్యం మరియు నీటి వినియోగ హక్కు**

పారిశుద్ధ్యం అందుబాటులోకి రావడమనేది అభివృద్ధి కారకం మాత్రమే కాదు: ఇది మానవుల ప్రాథమిక హక్కు కూడా. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం అనే బలమైన ఆధారం దీనికి వున్నది. మంచి ఆరోగ్యం కావాలంటే పారిశుద్ధ్యం మరియు నీటి సరఫరా అనేవి ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి రావాలి. పారిశుద్ధ్యం మరియు స్వచ్ఛమైన నీరు అనే ఈ రెండింటిని ప్రజల ప్రాథమిక హక్కుగా దక్షిణాసియా దేశాలకు చెందిన చాలా ప్రభుత్వాలు గుర్తించాయి. దీన్నే 2007లో జరిగిన ఆసియా పసిఫిక్ దేశాల మొట్టమొదటి సదస్సు విడుదల చేసిన "మెసేజ్ ఫ్రం బెప్పు"లో పేర్కొన్నారు.

**మేం ప్రభుత్వాలకు తెలిపేదేమంటే:**

పారిశుద్ధ్యం మరియు రక్షిత మంచినీటి సరఫరా అనేవి ప్రజల ప్రాథమిక హక్కుగా మరియు వారి ఆరోగ్య పరిరక్షణకు మరియు గౌరవానికి ఇవి ఉపయోగకారులని ప్రభుత్వాలు ప్రాధాన్యతా పరమైన గుర్తింపునివ్వాలి.

**పరిపాలన**

బాధ్యతా రాహిత్యం అనేది పారిశుద్ధ్య రంగ అభివృద్ధికి పెద్ద ఆటంకంగా మారింది. ఇందుకు సంస్థాపరమైన ఏర్పాట్లు బలహీనంగా వుండటం, వాస్తవ పరిస్థితితిపై నిక్కచ్చి గణాంకాలు లేకపోవడం వంటివి కారణాలుగా చెప్పవచ్చు. పారిశుద్ధ్యపై ప్రణాళికలు తయారుచేయడం మరియు అమలు పరచే సమయంలో, స్థానిక ప్రభుత్వాలు, సిబిఒలు, సిఎస్ఒలను పక్కన బెడుతున్నారు. ఇటీవలనే అమల్లోకి వచ్చిన సమాచార హక్కును ఉపయోగించుకొని ఈ రంగంలో అందించిన సేవా ఫలితాలను తెలుసుకోవడంద్వారా, పారిశుద్ధ్యం, నీటి సరఫరా మరియు వాటి నిర్వహణను మరింతగా మెరుగు పరచేందుకు తగిన విధివిధానాలను రూపొందించాలి.

**మేం ప్రభుత్వాలకు పిలుపునిచ్చేదేమంటే:**

– జాతీయ స్థాయిలో బాధ్యత వహించే నాయత్వాన్ని ఏర్పాటు చేయాలి. దీని ద్వారా సంబంధిత మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సాధించాలి.

– స్థానిక స్థాయిలో చేపట్టే అన్ని రకాల పారిశుద్ధ్య మరియు సంబంధిత కార్యక్రమాల అమలుకు ప్రణాళికా రచన చేసే సమయంలో ఆయా స్థానిక ప్రభుత్వాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి.

– పారిశుద్ధ్యానికి సంబంధించి తగినన్ని నిధులతో కూడిన ఉత్తమ బడ్జెట్‌ను సమర్పించాలి. అంతేకాకుండా ఆయా ప్రభుత్వాలు పారిశుద్ధ్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొనేందుకు అనువుగా ఈ నిధుల కేటాయింపు జరగాలి. ఇదే సమయంలో అందిస్తున్న సబ్సిడీలను వివేచనతో వినియోగించుకొనేలా చూడాలి.

– పారిశుద్ధ్య స్థాయిని మరియు కార్యక్రమాల అమలులో పురోగతిని ఎప్పటికప్పుడు స్వతంత్రంగా అంచనా వేసేందుకు వీలుగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

**ఆరోగ్య ఫలితాలు**

ప్రజల ఆరోగ్య స్థితిగతుల్లో అభివృద్ధి కనిపించడమే, పారిశుద్ధ్యం యొక్క ఫలితం. పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత అనేవి ఖర్చుతో కూడిన కార్యక్రమాలు. ఆరోగ్య ప్రభావంపై మంచి సమాచారం మనకందుబాటులో వుండాలి. దీనివల్ల రెండు లాభాలున్నాయి. మొదటిది పారిశుద్ధ్య కార్యక్రమాల ప్రభావం తెలుస్తుంది. రెండవది విధాన నిర్ణేతలకు ఈ ఫలితాలను చూపి, పారిశుద్ధ్యానికి మరిన్ని నిధులు కేటాయించేలా ఒప్పించడానికి వీలు కలుగుతుంది.

**మేం ప్రభుత్వాలకు పిలుపిచ్చేదేమంటే:**

– పారిశుద్ధ్య కార్యక్రమాల రూపకల్పనలో మరియు ఆరోగ్య ఫలితాలను గమనించడంలో ఆరోగ్య విభాగాలను కూడా భాగస్వాములను చేయాలి.

– విసర్జకాల ద్వారా అకస్మాత్తుగా వ్యాప్తి చెందే వ్యాధులకు సంబంధించిన ప్రామాణికమైన విశ్లేషణ జరిపేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి దాన్ని బలోపేతం చేయాలి. ఈ యంత్రాంగం విశ్లేషించిన సమాచారం ఆధారంగా పారిశుద్ధ్య కార్యక్రమాల రూపచిత్రణ జరగాలి.

**పట్టణాల్లో పారిశుద్ధ్యం**

పట్టణ పారిశుద్ధ్యం విషయానికి వస్తే, ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణతో సహా, పర్యావరణ సమస్య, పట్టణ పేదల గౌరవంతో ఇది ముడిపడివుంది.

**మేం ప్రభుత్వానికి సలహా యిచ్చేదేమంటే:**

–పట్టణ, పెరి–అర్బన్ ప్రాంతాలకు చెందిన ప్రజలందరికీ పారిశుద్ధ్యం అందుబాటులో వుండేలా చూడాలి. భూమి భద్రత కల్పించి తద్వారా పట్టణ ప్రజలందరికీ అన్ని రకాల ప్రాథమిక సదుపాయాలు కల్పించాలి. అంతేకాకుండా పబ్లిక్ ప్రదేశాలన్నింటిలో పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలి.

– నగరం/పట్టణం/పెరి అర్బన్ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న మౌలిక సదుపాయాలపై విస్తృత మ్యాప్‌ను తయారు చేయాలి. దీనివల్ల పారిశుద్ధ్యానికి సంబంధించి పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకోవడంలో పారదర్శకత ఏర్పడుతుంది. భాగస్వాములంతా కలిసి వీటిపై సమిష్టి నిర్ణయం తీసుకుంటారు.

– పారిశుద్ధ్యానికి సంబంధించి స్థానికుల్లో చైతన్యం కలిగించాలి. ఇందుకోసం అవసరమైన సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో వుంచాలి. వికేంద్రీకరణ విధానంలో, ప్రజలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలకు భాగస్వామ్యం కల్పించాలి.

**శారీరక పాకీ పని**

శారీరకంగా పాకీపని చేయడం అనేది మానవ హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుంది. ప్రజల గౌరవానికి తీవ్రంగా హాని కలిగించడమే కాకుండా కులపరంగా తీవ్ర వివక్షకు దారితీస్తుంది. కొన్ని దేశాల్లో శారీరక పాకీ పనిని నిషేధించినప్పటికీ, అమలు పరచడంలో శ్రద్ధ చూపడంలేదు.

**మేం ప్రభుత్వానికి సలహా యిచ్చేదేమంటే**

– పాకీపనిలో నిమగ్నమయి వున్న వ్యక్తులను గుర్తించి వారి వివరాలను నమోదు చేయాలి. దీనివల్ల పాకీపనిలో ఎంతమంది నిమగ్నమయి వున్నదీ వాస్తవ వివరాలు తెలుస్తాయి.

–వ్యర్థపదార్థాల నిర్వహణలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టాలి. దీని ద్వారా ప్రమాదకరమైన మానవవ్యర్థపదార్థాలను తాకకుండా పనిచేయడానికి వీలుకలుగడమే కాకుండా ఈ విధానాన్ని పూర్తిగా మార్చివేసే వరకు పారిశుద్ధ్య కార్మికులు అంటురోగాల బారిన పడకుండా భద్రత ఏర్పడుతుంది.

– 2010 నాటికి చేతితో నిర్వహించే పాకీపనిని పూర్తిగా నిరోధించాలి. మాజీ పాకీపనివారికి మరో ఉపాధిని చూపడమే కాకుండా, వారి కుటుంబాలకు విద్య వంటి సదుపాయాలు కల్పించాలి.

**విద్యాసంస్థల్లో పారిశుద్ధ్యం**

దక్షిణాసియా దేశాల్లోని చాలా విద్యాసంస్థల్లో తగిన పారిశుద్ధ్య సదుపాయాలు లేవు. అందువల్ల పాఠశాలలకు వచ్చే బాలికల సంఖ్య చాలా తక్కువగా వుంటోంది. మన అలవాట్లలో మార్పులు తీసుకొని రావడం ద్వారానే పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రతలను అమలు చేయడానికి వీలవుతుంది. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్గించాలి. వారి అలవాట్లలో మార్పులు తెచ్చేందుకు ఇదే సరియైన సమయం. ఆవిధంగా పారిశద్ధ్యం, పరిశుభ్రతల గురించి చిన్నతనంలోనే బోధించడంవల్ల ఉత్తమ భావితరాలు రూపొందుతాయి. మార్పులకు పిల్లలు కూడా మంచి కారకాలన్న విషయం మరువరాదు.

**మేం ప్రభుత్వాలకు సలహాయిచ్చేదేమంటే:**

–పాఠశాలల్లో ఆడ,మగ పిల్లలకు అనుకూలంగా వుండే పరిశుభ్రమైన ఏర్పాట్లు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా రుతుక్రమంలో బాలికలకు పరిశుభ్రత చాలా అవసరమవుతుంది. ఇందుకోసం సబ్బులు, నీళ్ళు అందుబాటులో వుంచాలి. ఈమేరకు ప్రభుత్వాలు బడ్జెట్‌లో కొంత మొత్తం కేటాయించడమే కాకుండా ప్రైవేటు పాఠశాలల్లో వీటిని అమలు పరచేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

– విద్యలో పరిశుభ్రత అనేది అంతర్గతంగా వుండాలి. పాఠశాలల్లో పరిశుభ్రతా నిర్వహణను మెరుగుపరచడమే కాకుండా వీటికి సంబంధించిన విద్యా కార్యక్రమాలను నిర్వహించాలి.

**రుతుక్రమంలో పరిశుభ్రత**

ఈ దేశాల్లో రుతుక్రమంలో ప్రస్తుతం అనుసరించే విధానాలు, మహిళలపై గుర్తించలేని భారాన్ని మోపుతున్నాయి. మత. సాంస్కృతికంగా దీన్ని నిషేధించిన అంశంగా పరిగణించడంతో పరిశుభ్రతను ప్రోత్సహించే కార్యక్రమాలకు పెద్ద అడ్డంకిగా మారింది.

**మేం ప్రభుత్వాలకు చెప్పేదేమంటే:**

రుతుక్రమ పరిశుభ్రత అనేది, పరిశుభ్రత మరియు ఆరోగ్య రంగాల్లో అంతర్భాగంగా వుండాలి. రుతుక్రమంలో పరిశుభ్రతను, ఆరోగ్య కార్యక్రమాలతో కలిపి ప్రజలకు చైతన్య పరచాలి.

**మినహాయింపు**

చాలామంది ప్రజల్లోకి పారిశుద్ధ్య కార్యక్రమాలు వెళ్ళడంలేదు. ముఖ్యంగా అణగారిన వర్గాల దరి జేరడంలేదు. వివిధ రకాల వికలాంగత్వంతో బాధపడేవారు, తాపీపనివారు, హెచ్ఐవి/ఎయిడ్స్ పీడితులు, వివక్షకు గురవుతున్న కులాలు, మతమైన మైనారిటీ వర్గాలు, సంచార జాతులు, పట్టణ ప్రాంతాల మురికివాడలు, ప్రకృతి వైపరీత్యాలకు గురయినవారు– పారిశుద్ధ్య కార్యక్రమాలు వీరందరికి ఇంకా అందుబాటులోకి రావడంలేదంటే అందులో అతిశయోక్తి లేదు.

**మేం ప్రభుత్వాలకు చెప్పేదేమంటే:**

– అణగారిన వర్గాల సమస్యలపై అన్ని స్థాయిల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. ఇందుకు సంబంధించిన విధాన ప్రకటనలు మరియు అమలు మార్గదర్శకత్వాల విషయంలో, సామాజిక వెలికి గురయిన వర్గాలకోసం నిబద్ధతతో కృషి చేయాలి.

– పేదలు మరియు అణగారిన వర్గాలను గుర్తించడానికి నూతన విధానాలను అనుసరించాలి. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో మరియు వాటి అమలు తీరు పర్యవేక్షణలో వారిని కూడా భాగస్వాములను చేయాలి. ఆవిధంగా ఈ కార్యక్రమాలు ఆయా వర్గాల ప్రజల దరిచేరేలా చర్యలు తీసుకోవాలి.

**ఈప్రాంతానికి చెందిన సిఎస్ఒలుగా మేం నిబద్ధతతో కొనసాగించేదేమంటే:**

– రక్షిత మంచినీటి సరఫరా మరియు పారిశుద్ధ్యాలను మనదేశాల్లో ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించి వాటిని అన్ని వర్గాల ప్రజల దరి చేర్చడానికి నిరంతరం కృషి చేస్తాం. ఈ వర్గాలకు చెందిన ప్రజలకు మద్దతుగా ఆయా దేశాల రాజ్యాంగాల్లో పొందుపరచిన అంశాలు, అమల్లోవున్న చట్టాలపై అవగాహన కల్పించి, తమ హక్కులపట్ల వారిలో చైతన్యం కలిగిస్తాం. వెలివేతకు గురయిన వారి కష్టాలను, అనుభవాలకు ప్రాధాన్యతనిచ్చి, వాటిని వారిద్వారానే నలుగురికి తెలియపరచేలా చేస్తాం.

– పాకీపనిని మనుషులే చేయడం అనేదానికి స్వస్తి పలికి పారిశుద్ధ్య లక్ష్యాన్ని చేరుకొనేందుకు వీలుగా వివిధ చట్టాలు మరియు పథకాల అమలుకోసం ప్రభుత్వంలో లాబీ నిర్వహిస్తాం.

– పాఠశాలలు, వివిధ రకాల కమ్యూనిటీల్లో పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన సృజనాత్మక నమూనాలను ప్రదర్శించడమే కాకుండా వాటిని అమలు పరుస్తాం. వీటిల్లో ఆయా కమ్యూనిటీలకు చెందిన ప్రజలను కూడా భాగస్వాములను చేస్తాం. ఇందుకోసం విజయవంతమైన విధానాలను అనుసరిస్తాం.

– స్థానికంగా చేపట్టే కార్యక్రమాలకు మద్దతు మరియు వాటిని విజయపథంలో పయనింప జేయడానికి సిబిఒలు, ప్రభుత్వ సంస్థలను కూడా ఇందులో భాగస్వామలను చేస్తాం.

– పాఠశాలల్లో పారిశద్ధ్యం మరియు పరిశుభ్రతా కార్యక్రమాలను అమలు పరచడంలోను ముఖ్యంగా అపరిపక్వ వయసులో వున్న బాలికల అవసరాలపై దృష్టి సారిస్తాం. ఇందులో బాలికలు రుతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రతపై వారిలో చైతన్యం కలుగజేస్తాం.

– మావద్ద వున్న సమస్త వనరులను వెలివేతకు గురయిన వర్గాలతో కలిసి పనిచేసేందుకే వినియోగిస్తాం. తద్వారా వారు గౌరవనీయమైన మరియు భద్రతతో కూడిన జీవితాలను గడిపేందుకు మేం సహకరిస్తాం. ఇందుకోసం మా అనుభవాలను వారితో పంచుకుంటాం.

పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత అలవాట్లలో మార్పులకోసం నాగరిక సమాజ ప్రయత్నాలపై సుదీర్ఘ చరిత్రే వున్నది. ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య సంక్షోభ నివారణలో 'ఎస్ఎసిఒఎస్ఎఎన్' అనుసరిస్తున్న విధానాలకు మేం సంపూర్ణ మద్దతునిచ్చేందుకు నిబద్ధులమై వున్నాం. ఇటువంటి కార్యక్రమాలను సంయుక్తంగా అమలు పరచడమే కాకుండా గతంలో చేపట్టిన మరియు భవిష్యత్తులో చేపట్టబోయే ఈ సమస్యల పరిష్కార విధానాల అమలుకు మేం కట్టుబడి వున్నాం. అందరికీ అందుబాటులో పారిశుద్ధ్యం అనే లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్న అంశాన్ని గుర్తించి అదే స్ఫూర్తితో మీకు దీన్ని సమర్పిస్తున్నాం.

**సంతకాలు చేసినవారు (6వ పేజీనుంచి)**

---

శ్రీ గులాం ఖదిర్

కోఆర్డినేటర్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, గ్రామీణ పునరావాస మరియు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం.

---

దశో (డాక్టర్) గడొ త్సెరింగ్,

కార్యదర్శి, ఆరోగ్య మంత్రిత్వశాఖ, రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్.

---

గౌరవనీయులైన శ్రీ బిజయ్‌కుమార్ గచ్ఛాదర్,

భౌతిక ప్రణాళిక మరియు పనుల మంత్రిత్వశాఖ, నేపాల్ ప్రభుత్వం

---

గౌరవీయులైన శ్రీ విజేసింఘే హిట్టియచ్చి ముదియసిలగె అతుల సరత్ కుమార,

ముఖ్యమంత్రి, వాయువ్య శ్రీలంక ప్రాంతం, శ్రీలంక ప్రభుత్వం

---

శ్రీ షేక్ కుర్షిద్ అలాం, కార్యదర్శి, స్థానిక ప్రభుత్వ విభాగం

ఎల్.జి, ఆర్.డి & కోఆపరేటివ్స్ మంత్రిత్వశాఖ

పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బాంగ్లాదేశ్ గవర్నమెంట్

---

గౌరవనీయులైన శ్రీ అస్లాం మహమ్మద్ షకీర్

గృహనిర్మాణ, రవాణా మరియు పర్యావరణ శాఖ మంత్రి

రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవ్స్

---

గౌరవనీయులైన శ్రీ హమీద్ ఉల్లా జన్ ఆఫ్రీదీ

పర్యావరణశాఖ మంత్రి

పర్యావరణ శాఖ

పాకిస్తాన్ ప్రభుత్వం.

---

గౌరవనీయులైన డాక్టర్. రఘువంశ్ ప్రసాద్ సింగ్

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

భారత ప్రభుత్వం.

---

(7వ పేజీనుంచి).

## అనుబంధం: దక్షిణాసియాలో పారిశుద్ధ్య లక్ష్య సాధనను సూచించే రోడ్డు మ్యాప్

## దక్షిణాసియాలో పారిశుద్ధ్య సంక్షోభం

1. ఇప్పటికీ ప్రతి ఇద్దరు దక్షిణాసియావాసుల్లో ఒకరు బయలు ప్రదేశాల్లో విసర్జించడం లేదా ఇతరత్రా గౌరవప్రదం కాని విసర్జన పద్ధతులను అనుసరిస్తున్నారు.

2. పారిశుద్ధ్య సదుపాయాల అందుబాటు విషయానికి వస్తే ఈ దేశాలకు చెందిన వివిధ సామాజిక గ్రూపుల మధ్య చాలా అంతరం వున్నది.

3. సరియైన పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడంవల్ల చాలామంది మహిళలు, బాలికలు, పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదవారు, సమాజంలోని ఇతర అణగారిన వర్గాలవారు, తీవ్ర అసౌకర్యాన్ని, అగౌరవానికి గురి కావడమే కాకుండా చాలా సమయాన్ని నష్టపోవడం జరుగుతున్నది.

4. పరిశుభ్రత, పారిశుద్ధ్య సదుపాయాలు సక్రమంగా లేకపోవడం వల్ల దక్షిణాసియాకు చెందిన చాలామంది పిల్లల్లో అనునిత్యం మరణాలు సంభవిస్తున్నాయి. అంతేకాకుండా సరియైన పోషకాహారం తీసుకోకపోవడంవల్ల కూడా చాలామంది పిల్లలు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారు. ఫలితంగా వారిలో భౌతిక మరియు మానసిక ఎదుగుదల లోపిస్తున్నది.

5. పారిశుద్ధ్య సదుపాయాలు సక్రమంగా లేకపోవడంవల్ల, గృహస్తులే కాకుండా ఆయా దేశాలు కూడా ఆర్థింగా చాలా నష్టపోతున్నాయి. అంతేకాకుండా వివిధ వర్గాల వారు ఆరోగ్య పరమైన మరియు పర్యావరణ నష్టాలను చవిచూస్తున్నారు.

**లక్ష్యం**

- మన జాతీయ లక్ష్యాలకు కాలపరిమితి లేదు.
- 2015 నాటికి ఎండిజి లక్ష్యం: సగంమంది ప్రజలకు పారిశుద్ధ్య సదుపాయం కల్పించడం

రోడ్‌మ్యాప్ సూచన

పారిశుద్ధ్య రంగంలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు, ఒక పద్ధతి ప్రకారం చేపట్టే వాస్తవికమైన,గణించదగిన చర్యలే ఈ రోడ్డుమ్యాప్. అమలు పరుస్తున్న విధానలు, సంస్థాపరమైన ఏర్పాటు, పాత్ర మరియు బాధ్యతలు, కార్యాచరణలకు ఈ రోడ్డు మ్యాప్‌లో ఒక చెక్‌లిస్ట్ ఏర్పాటయి వుంటుంది.

దీని ఆధారంగా దేశంలో పారిశుద్ధ్యానికి అవసరమైనంత ప్రాధన్యత లభించిందీ లేనిదీ, లక్ష్యాలను సాధించాల్సిన మూలకాలు ఇందులో చేర్చారా లేదా మరియు ఎండిజి 2015 లక్ష్యాలను నియమిత కాలావధుల్లో సాధిస్తున్నదీ లేనిదీ తెలుసుకోవచ్చు.

దక్షిణాసియా దేశాల్లో సుస్థిరమైన పారిశుద్ధ్య సాధనా కార్యక్రమాలను వేగవంతం చేయడంలో మరియు ప్రపంచ దేశాలు ఈ రంగంలో గడించిన అనుభవాలు మరియు అంతర్జాతీయంగా అంగీకరించినవాటి ఆధారంగా ఈ రోడ్డు మ్యాప్ సూచనకు రూపచిత్రణ చేయడం జరుగుతుంది.

రాజకీయ నాయకులు, వివిధ ప్రభుత్వాలు, స్థానిక ప్రభుత్వాలు, ఆయా రంగాల్లో నిపుణులు, పౌర సమాజ సంస్థలు, బాహ్యంగా మద్దతునిచ్చే సంస్థలు, సేవలు అందించేవారు మరియు భాగస్వాములకు ఈ రోడ్‌మ్యాప్ సూచన ఎంతగానో ఉపయోగకరం. ఎండిజి లక్ష్యాలను నియమిత కాలావధుల్లో, వివిధ స్థాయిల్లో ( ఉదాహరణకు సబ్ నేషనల్/ ప్రాంతీయ, జిల్లా, నగర, స్థానిక ప్రభుత్వాలు మొదలైనవి) సాధించేందుకు వీలుగా కార్యక్రమాల ప్రణాళిక, అమలు, నిర్వహణ మరియు వివిధ స్థాయిల్లో మూల్యాంకనం చేసేందుకు ఈ రోడ్డుమ్యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

ప్రతి భాగస్వామ్య దేశం ప్రత్యేకించి తమదేశంలో, 2009-2011 కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఎస్ఎసిఒఎస్ఎఎన్-3 కార్యకలాపాలను మరియు అంగీకరించిన అంశాలను తమ జాతీయ కార్యక్రమాల్లో భాగంగా అమలు పరచేందుకు ఆయా దేశాలు చర్యలు తీసుకుంటాయి. ఢిల్లీ ప్రకటన లో పేర్కొన్న అంశాల అమలు మరియు 2010లో శ్రీలంకలో జరిగే ఎస్ఎసిఒఎస్ఎఎన్-4 సదస్సు నాటికి ప్రతిపాదించిన అంశాల పురోభివృద్ధికి ఈ రోడ్ మ్యాప్ మార్గదర్శనం చేస్తుంది.

పారిశుద్ధ్య మరియు పరిశుభ్రతకు సంబంధించి జాతీయ మరియు ఎండిజి లక్ష్యాల సాధనకు ఈ రోడ్డు మ్యాప్ మొత్తం ఐదు గ్రూపుల మైలు రాళ్ళను కలిగివుంది. ఈ విధానంలో మరికొంత మెరుగుదలకోసం కొన్ని కార్యాచరణ సంకేతాలను సూచించడం జరిగింది. ఇందులో పేర్కొన్న ప్రతి అంశాన్ని "అసంతృప్త" స్థాయినుంచి "సంతృప్త స్థాయి" వరకు తీసుకొని వెళ్ళడానికి తగిన చర్యలు తీసుకోవాల్సి వుంటుంది.

# ఎస్ఎసిఒఎస్ఎఎన్ రోడ్ మ్యాప్ 2015

## యు- అసంతృప్తి

## ఎస్-సంతృప్తి

| వరుస సంఖ్య | సంక్షిప్త మైలురాయి | యు | ఎస్ | ఆచరణ సంకేతాలకు సలహాలు | దేశ కార్యాచరణ ప్రణాళిక 2009-11 |
|---|---|---|---|---|---|
| ఎ. | దేశ నిబద్ధత | | | | |
| 1. | దేశం తన దృష్టికోణం మరియు ప్రణాళికా పత్రాల్లో జాతీయ పారిశుద్ధ్య లక్ష్యాలను మరియు ఎండిజి లక్ష్యాలను సోదాహరణంగా గుర్తించిందా? | | | - పారిశుద్ధ్య లోపం కారణంగా అవుతున్న విపరీతమైన ఖర్చు మరణాలు మరియు వ్యాధులపట్ల నాయకులు స్పందించేలా చేయడం.<br>- జాతీయ దృష్టికోణం మరియు లక్ష్యాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత కల్పించేలా చేయడం<br>- నియోజకవర్గ స్థాయిలో నాయకత్వాన్ని ,(ఇది రాజకీయ, మతపరమైన నాకత్వం కాదు) మంచి తీర్పరులను నిర్మించడం. వీరు మార్పు కారకాలుగా, సుహృద్భావ రాయబారులుగా పనిచేస్తారు. | |
| 2. | పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధులైన జాతీయ నాయకులున్నారా? | | | | |
| బి. | సమర్థ విధానాలు | | | | |
| 1. | గ్రామాలు, పట్టణాలు, మార్పు చెందుతున్న ప్రత్యేక ప్రాంతాలో పారిశుద్ధ్యాన్ని అమలు చేయడానికి నియమిత కాలావధులు కలిగిన జాతీయ విధానం లేదా వ్యూహం లేదా ప్రణాళిక ఏమైనా వున్నాయా? | | | - ప్రస్తుతం అమలులో వున్నదాన్ని మెరుగుపరచడానికి లేదా ప్రత్యేకంగా జాతీయ విధానం/వ్యూహాన్ని తయారు చేయండి.<br>- ఈ ప్రణాళికలో దేశానికి చెందిన భాగస్వాములకు పూర్తి స్వామిత్వం కలిగించేలా చర్యలు తీసుకోండి.<br>- జాతీయ ప్రణాళికలు, వార్షిక పథకాలు మరియు బడ్జెట్‌లలో పారిశుద్ధ్యం ప్రతిఫలించేలా చూడండి. | |
| 2. | ఈ విధానం/వ్యూహం/ప్రణాళిక ఇతర విభాగాలకు చెందిన ప్రణాళికలతో కలిసిపోయి వున్నదా? (నీటి సరఫరా, నీటి వనరులు, ఆరోగ్యం, పర్యావరణం, విద్య, గ్రామీణ మరియు పట్టణ అభివృద్ధి, మహిళల సాధికారత తదితరాలు..) | | | - అభివృద్ధితో పారిశుద్ధ్య ప్రాముఖ్యతను అనుసంధానించండి. ఆరోగ్యం, విద్య, నీరు, మహిళల సాధికరత-వీటిల్లో దేనితో అనుసంధానిస్తున్నదీ స్పష్టంగా పేర్కొనండి.<br>- ఇతర విభాగాల ప్రణాళికలు మరియు దృష్టికోణాలతో పారిశుద్ధ్యాన్ని విలీనం చేయండి. ఇతర విభాగాల ప్రణాళిక మరియు అమలు కార్యక్రమాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను ఏవిధంగా ఇవ్వాలో గుర్తించండి. | |
| 3. | జాతీయ విధానాలు/వ్యూహాలు/ప్రణాళికలు ఉపజాతీయ వ్యూహాలు మరియు స్థానిక స్థాయి కార్యాచరణ ప్రణాళికలకు మద్దతునిస్తున్నాయా? | | | - సరళమైన విధానాలను ప్రోత్సహించండి. ఇవి స్థానిక ప్రభుత్వాలు మరియు కమ్యూనిటీలకు మద్దతునిచ్చేలా వుండాలి.<br>- స్థానికంగా అనుకూలమైన సుస్థిర కార్యకలాపాలను అంటే ఆరోహణా ప్రణాళికలను ప్రోత్సహించండి. ఇవి కొన్ని సిద్ధాంతాలకు లోబడి జాతీయ ప్రణాళికగా రూపొందే విధానాలుగా వుండాలి. | |
| 4. | పరిశుభ్రత అలవాట్లకు మారడమనేది, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో అంతర్లీనంగా వుండేలా, జాతీయ/ స్థానిక విధానాలు/ వ్యూహాలు/ ప్రణాళికల్లో ప్రాధాన్యతనిస్తున్నారా? | | | - వ్యూహం/ప్రణాళిక రూపకల్పనలో, స్థితి మరియు అలవాట్లలో మార్పులకు సంబంధించిన సమగ్ర సమాచారం వుండాలి. | |

# ఎస్ఎసిఒఎస్ఎఎన్ రోడ్ మ్యాప్ 2015

## యు- అసంతృప్తి

## ఎస్-సంతృప్తి

| వరుస సంఖ్య | సంక్లిష్ట మైలురాయి | యు | ఎస్ | ఆచరణ సంకేతాలకు సలహాలు | దేశ కార్యాచరణ ప్రణాళిక 2009-11 |
|---|---|---|---|---|---|
| 5. | పారిశుద్ధ్యానికి సంబంధిన జాతీయ/స్థానిక విధానాలు/వ్యూహాలు/ప్రణాళికల పెట్టుబడులు మరియు సేవల్లో గ్రామీణ నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తున్నారా? | | | -సేవలు అందుబాటులో లేని పేదలను గుర్తించండి. వారికి విధానాల్లో మాత్రమే కాకుండా, సేవల్లో కూడా ప్రాధాన్యత నివ్వండి.<br>- అందరికి పారిశుద్ధ్య హామీనివ్వండి.<br>- సేవా స్థాయిలను ప్రోత్సహించండి. డిమాండ్‌కు అనుగుణంగా స్పందించడానికి, మొత్తాలను చెల్లించడానికి సిద్ధంగా వున్నారా?<br>- గ్రామీణాభివృద్ధిలో పారిశుద్ధ్యాన్ని కలపండి. ప్రారంభించిన పనులను దృఢతరం చేయడానికి వికేంద్రీకరించండి. | |
| 6. | జాతీయ/స్థానిక విధానాలు/వ్యూహాలు/ప్రణాళికల్లో పట్టణ పేదలు మరియు మురికి వాడల్లో నివసించేవారు మరియు తాత్కాలిక బస ఏర్పాటు చేసుకున్న వారికి సేవలు, అందుకు కావలసిన పెట్టుబడులు పెట్టడంలో ప్రాధాన్యత లభిస్తున్నదా? | | | - సేవలు అందుబాటులో లేని పట్టణ పేదలను గుర్తించి వారికి అధిక ప్రాధాన్యతనివ్వాలి.<br>- ప్రస్తుత పట్టణ పారిశుద్ధ్య విధానాన్ని కొనసాగనివ్వండి. అయితే దీనికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలి ( రోడ్ల నిర్మాణం వంటి ఇతర ఆకర్షణ పథకాల అత్యధిక ప్రభావాన్ని తగ్గించాలి.)<br>- అందరికీ ప్రాథమిక సౌకర్యాలు అందేలా చూడాలి. డిమాండ్‌కు మరియు చెల్లించడానికి ముందుకు వచ్చేవారికి తగిన విధంగా సేవలు వుండేలా ప్రోత్సహించండి. చెల్లించగలిగినవారికి మంచి సేవలందించడంలో సత్వరం స్పందించండి.<br>- గుర్తింపు పొందని నివాసిత ప్రాంతాలకు కూడా ప్రాథమిక పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించేలా కృషిచేయండి.<br>- మురికివాడలకు ప్రత్యేకంగా కాకుండా, పట్టణం మొత్తానికి పారిశుద్ధ్య విధానాలు అమలు పరచండి.<br>- పట్టణ, స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు, పారిశుద్ధ్యాన్ని ఉపయోగించండి. | |
| 7. | జాతీయ/స్థానిక విధానాలు/వ్యూహాలు/ప్రణాళికల్లో పారిశుద్ధ్య రంగంలో భాగస్వామ్య మరియు నిర్వహణా యాజమాన్య పద్ధతులు ముఖ్యంగా సామాజిక పారిశుద్ధ్య పరిష్కారాల విజయవంతానికి ఎంతో కీలకమని గుర్తించారా? | | | - భాగస్వామ్య విధానాల్లో స్థానిక కమ్యూనిటీ గ్రూపుల సామర్థ్య నిర్మాణాన్ని వృద్ధి చేయండి.<br>- సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ మరియు ప్రణాళికా బాధ్యతలను స్థానిక గ్రూపులకే అప్పగించండి. | |
| 8. | పారిశుద్ధ్య చక్రమనేది,( సురక్షిత సేకరణ, తీసుకెళ్ళడం, పారవేయడం లేదా తిరిగి ఉపయోగించడం) పారిశుద్ధ్యానికి మూల స్తంభమనే విషయాన్ని విధానాలు/ప్రణాళికల్లో గుర్తిస్తున్నారా? | | | - మరుగుదొడ్ల నిర్మాణం లేదా ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికే పరిమితం కాకుండా వీటిని సక్రమంగా వినియోగించేందుకు తగిన అలవాట్లలో మార్పులను వివరిస్తున్నారా?<br><br>- మానవ విసర్జకాలను, ప్రజలకు సంబంధం లేకుండా సురక్షితంగా తొలగించి సుదూర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి. | |

# ఎస్ఎసిఒఎస్ఎఎన్ రోడ్ మ్యాప్ 2015

## యు- అసంతృప్తి

## ఎస్-సంతృప్తి

| వరుస సంఖ్య | సంక్లిష్ట మైలురాయి | యు | ఎస్ | ఆచరణ సంకేతాలకు సలహాలు | దేశ కార్యాచరణ ప్రణాళిక 2009-11 |
|---|---|---|---|---|---|
| 9 | పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడంవల్ల ఏర్పడే కాలుష్యం బారినుంచి తాగునీటిని మరియు ప్రకృతి వనరులు మరియు పర్యావరణ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకొనేవిధంగా విధానాలు/ప్రణాళికలను రూపొందిస్తున్నారా? | | | - నీరు మరియు ప్రకృతి వనరుల పరిరక్షణా వ్యవస్థలను వృద్ధి చేయండి.<br>- భూమి మరియు నీటిని కాలుష్యం బారినుంచి కాపాడటానికి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను గుర్తించండి.<br>- వ్యర్థ పదార్థాలను తిరిగి వినియోగించడాన్ని ప్రోత్సహించండి. | |
| 10. | ప్రస్తుతం వున్న ఆస్తుల నిర్వహణ మరియు యాజమాన్య పద్ధతులు సక్రమంగా వుండేందుకు వీలుగా తగిన చర్యలను రూపొందించే విధానాలు/ ప్రణాళికల్లో పేర్కొంటున్నారా? (మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాకుండా) | | | - కొత్త ఆస్తులకు పెట్టుబడులు పెట్టడంతోపాటు ప్రస్తుతం వున్నవాటిని గరిష్టస్థాయిలో వినియోగించేందుకు అనువైన వ్యవస్థలను ప్రోత్సహించండి.<br>- పర్యావరణ,ఆర్థిక సుస్థిరతలు, తగిన నిర్వహణా వ్యవస్థలు లేకుండా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టవద్దు. | |
| 11. | ప్రకృతి వినాశనాలు లేదా అత్యవసరంగా స్పందించాల్సివస్తే అందుకు తగిన ప్రణాళికలను స్థానిక మరియు జాతీయ స్థాయిలో రూపొందిస్తున్నారా? ఇందుకోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరుపుతున్నారా? | | | - ప్రతి పెద్ద పరిపాలనా యూనిట్‌కు ప్రకృతి వినాశకర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందించండి. అటువంటి వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాల వివరాలు రూపొందించండి.<br>- అటువంటి పరిస్థితులను ఎదుర్కొనడానికి ఎంపిక చేసిన వారికి శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణం మరియు సంసిద్ధ చర్యలు అమలు పరచేందుకు మరియు పునరావాస ప్రణాళికలకోసం కొంత బడ్జెట్‌ను కేటాయించండి. | |
| 12. | పారిశుద్ధ్య కార్మికులు మరియు ఆవర్గాలకు చెందిన వారి గౌరవాన్ని కాపాడటానికి అవసరమైన చట్టాలు ప్రస్తుతం అమలులో వున్నాయా? (ఉదా: పారి శుద్ధ్య పనివారికోసం రక్షణ వ్యవస్థలు). అటువంటి చట్టాలు సక్రమంగా అమలవుతున్నాయా? | | | - పారిశుద్ధ్యపని చేయడంవల్ల కార్మికుల గౌరవానికి ఎటువంటి భంగం వాటిల్లకుండా తగిన చట్టాలున్నదీ లేనిదీ సమీక్షించాలి.<br>- అమానవీయ మరియు అరక్షిత వృత్తిలో వున్నవారికోసం పునరావాస ప్రణాళికలను వృద్ధి చేయండి.<br>- పారిశుద్ధ్య కార్మికులకు తగిన శిక్షణ మరియు వారిలో సామర్థ్య నిర్మాణాన్ని పెంచడానికి అవసరమైన బడ్జెట్‌ను కేటాయించండి. | |
| **సి** | **ప్రభావయుత మరియు జవాబుదారీ సంస్థలు** | | | | |
| 1. | జాతీయ, ఉపజాతీయ మరియు స్థానిక స్థాయిల్లో పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత కార్యక్రమాల కోసం సంస్థాపరమైన నిర్మాణమేమైనా వున్నదా? (ఇందులో స్పష్టమైన విధులు/పరిపాలనా పరిధి, నిబద్ధత కలిగిన సిబ్బంది, ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు- ప్రభుత్వ ప్రణాళికలు మరియు అమలు విధానాల్లో ఏకీకరించి వున్నాయా?) | | | - ప్రతి స్థాయిలో నిర్వహించాల్సిన పాత్ర మరియు బాధ్యతలను గుర్తించాలి. వీటిని ఎప్పటికప్పుడు కలుపుతూ, ఎక్కడా తేడాలు రాకుండా చూడాలి.<br>- పారిశుద్ధ్య కార్యక్రమాలకు తగిన నిధులు, సిబ్బంది, అధికారాలు ఇవ్వాలి. ఇవి నీరు మరియు ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణతో కలిపి కాకుండా విడిగా వుండాలి. | |
| 2. | ఈ విభాగంలో సమన్వయం సమర్థవంతంగా వున్నదా? అంటే ప్రభుత్వ శాఖలు/ ఎన్‌జిఒలు/ పౌర సమాజాలు, కమ్యూనిటీ గ్రూపులు, సంప్రదాయేతర మరియు ప్రైవేటు సెక్టార్ మధ్య సమన్వయం అని అర్థం. | | | - సంస్థాగత సమన్వయ యంత్రాంగాలు( టాస్క్‌ఫోర్స్‌లు, కమిటీలు, సందేశాలు) సక్రమంగా పనిచేసేలా చూడండి.<br>- సమన్వయంలో లోపాలను గుర్తించి సరిచేయండి. | |

# ఎస్ఎసిఒఎస్ఎఎన్ రోడ్ మ్యాప్ 2015

## యు- అసంతృప్తి

## ఎస్-సంతృప్తి

| వరుస సంఖ్య | సంక్లిష్ట మైలురాయి | యు | ఎస్ | ఆచరణ సంకేతాలకు సలహాలు | దేశ కార్యాచరణ ప్రణాళిక 2009-11 |
|---|---|---|---|---|---|
| | | | | - కలిసి చర్చించి ఒక నిర్ణయానికి రావడం మరియు మద్దతునివ్వడం వంటి వాటిని ప్రోత్సహించడం మరియు రెండు నాల్కల ధోరణిని, అతివ్యాప్తిని అరికట్టాలి.<br>- ప్రైవేటు సెక్టార్ మరియు సాంప్రదాయేతర సేవలందించేవారిని చర్చల్లో పాల్గొనేలా చేయండి. | |
| 3. | పారిశుద్ధ్య విభాగంలో నిర్వహించే పాత్రలు మరియు బాధ్యతలు స్థానిక ప్రభుత్వ స్థాయికి అభివృద్ధి చెందాయా? (రాజకీయ, పరిపాలన మరియు ఆర్థిక ప్రాప్తి) | | | - అవసరమైన రాజకీయ, పరిపాలనాపరమైన మరియు ఆర్థిక అధికారాలనివ్వండి.<br>- స్థానికసంస్థలకు ఎంతశాతం పెట్టుబడులు కేటాయించింది గమనించండి.<br>- స్థానిక స్వామిత్వాన్ని మరియు ప్రణాళికలను జాతీయ ఫ్రేమ్‌వర్క్ లో కలిపేసేలా ప్రోత్సహించండి.<br>- స్థానిక వనరులను సమీకరించి, వాటిని పారిశుద్ధ్యావసరాలకు వినియోగించేలా ప్రోత్సహించండి.<br>- స్థానిక స్థాయిలకు బదలాయింపులు స్పష్టంగా వుండేలా చూడండి. ప్రోత్సాహకాలతో కూడిన ప్రభావయుత వ్యయానికి మద్దతివ్వండి. | |
| 4. | పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలకు బాధ్యులైన సంస్థలు మరియు సేవలందించేవారికి తగిన సంస్థాగత సామర్థ్యాలున్నాయా? (సిబ్బంది, నైపుణ్యాలు, వ్యవస్థలు తదితరాలు) సామర్థ్య నిర్మాణాల అమలుకు ఏదైనా ప్రణాళిక వున్నదా? | | | - సామర్థ్యాల చిత్రణలో మరియు సామర్థ్య నిర్మాణ ప్రణాళికా రూపకల్పనలో వాటిని అమలు పరచే/సేవలందించే సంస్థలకు మద్దతివ్వండి.<br>- సామర్థ్య నిర్మాణానికి తగిన ఆర్థిక వనరులను నిర్ధారించండి.<br>- జాతీయ, అంతర్జాతీయ సామర్థ్య నిర్మాణ సంస్థలను సమీకరించడానికి తగిన మద్దతునివ్వండి. | |
| 5. | ప్రజల మరియు వినియోగదారుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను స్వీకరించే విధంగా తగిన సంస్థాగత ప్రమాణాలు, సమస్యల పరిష్కార యంత్రాంగాలు వున్నాయా? | | | - సేవలందించడంలో వివిధ ప్రమాణాలను వృద్ధి చేయండి.<br>- ప్రణాళికలను మరియు బడ్జెట్, సేవలందించేవారి విధుల వివరాలను వెల్లడి చేయండి.<br>- బలహీనంగా వున్న సేవా సంబంధాలను గుర్తించండి (ఉదా: గుంటలను శుభ్రం చేయడం) ఈ వ్యవస్థలను వృద్ధి చేయడానికి పెట్టుబడులు పెట్టండి.<br>- వ్యక్తిగతంగా వినియోగదారులపై సర్వేలు మరియు సోషల్ ఆడిట్ కార్యక్రమాలు చేపట్టాలి.<br>- సేవలందించే సంస్థల్లో, వినియోగదారులకోసం సింగిల్ విండో సేవలను ప్రోత్సహించండి.<br>- సేవలను సమర్థవంతం చేయడానికి సమచార మరియు ఇతర సాంకేతికతలను ప్రోత్సహించండి. | |
| 6. | పారిశుద్ధ్యం మరియు సేవలకు సంబంధించిన వ్యవస్థల్లో కమ్యూనిటీ సభ్యులు పాల్గొని, నిర్వహించే చట్టబద్ధమైన వనరులు మరియు సంస్థాపరమైన స్థానం వున్నాయా? (స్థానిక ప్రభుత్వాలు/ మహిళా గ్రూపులు కస్టోడియన్లుగా మరియు/లేదా సదరు వ్యవస్థల నిర్వాహకులుగా) | | | - సామాజిక పారిశుద్ధ్యానికి సంబంధించి స్థానిక కమ్యూనిటీ సభ్యులే నిర్వహించేవిధంగా ప్రోత్సహించండి.<br>- స్థానిక స్వయంసహాయక గ్రూపులు, సూక్ష్మ రుణ సదుపాయ గ్రూపులవారు సృజనాత్మక యంత్రాంగాలతో నిర్వహణ మరియు ఖర్చు భరించే విధంగా ప్రోత్సహించండి. | |

# ఎస్ఎసిఒఎస్ఎఎన్ రోడ్ మ్యాప్ 2015

## యు- అసంతృప్తి

## ఎస్-సంతృప్తి

| వరుస సంఖ్య | సంక్లిష్ట మైలురాయి | యు | ఎస్ | ఆచరణ సంకేతాలకు సలహాలు | దేశ కార్యాచరణ ప్రణాళిక 2009-11 |
|---|---|---|---|---|---|
| 7. | పారిశుద్ధ్యరంగంలో నెలకొని వున్న డిమాండ్‌కు ప్రైవేటు విభాగాలు లేదా సాంప్రదాయేతర సేవలందించేవారు ప్రతిస్పందించేందుకు వీలు కల్పించే స్పష్టమైన విధి విధానాలు ఏమైనా వున్నాయా? | | | - పారిశుద్ధ్య నిర్వహణ, యాజమాన్యం మరియు సేవలందించే విషయంలో ప్రైవేటు సెక్టార్ భాగస్వామ్యం కోసం స్పష్టమైన విధి విధానాలను రూపొందించండి.<br>- సాంప్రదాయేతర సేవలందించే వారి సేవలను చట్టబద్ధమని గుర్తించడమే కాకుండా వారి జీవన భృతికి రక్షణ కల్పించి వారి సేవల నిర్వహణకు తగిన మద్దతివ్వండి.<br>- ఉత్పత్తుల మరియు సేవల సరఫరా చైన్‌ను పెంచడానికి తగిన మద్దతివ్వండి. | |
| 8. | బాహ్యంగా మద్దతునిచ్చే సంస్థల పాత్ర మరియు మద్దతును సందర్భయుతంగా వున్న సెక్టార్ ఫ్రేమ్‌వర్క్‌లో విలీనం చేసారా? | | | - పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ను, దానికి ఇతర విభాగాలతో వున్న సంబంధాలకు ఒక రూపచిత్రణ యివ్వండి.<br>- దాతలు మరియు బాహ్యంగా మద్దతునిచ్చే సంస్థల భాగస్వామ్యానికి అవసరమైన మార్గదర్శకాలను రూపొందించండి. | |
| **డి** | **ఆర్థిక పెట్టుబడి** | | | | |
| 1. | ప్రభుత్వ వార్షిక బడ్జెట్ ప్రణాళికలో పారిశుద్ధ్యానికి కనీసం 1-2శాతం కేటాయింపైనా వున్నదా? (వివిధ స్థాయిల్లో) | | | - త్రైమాసిక,అర్థవార్షిక, మరియు వార్షిక బడ్జెట్ కేటాయింపులను గణించండి.<br>- బహు-వార్షిక బడ్జెటరీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించండి.<br>- వాస్తవ ఖర్చును గణించి ఇది మొత్తం 1-2 శాతం బడ్జెట్ కేటాయింపునకు సరిపోయే విధంగా చర్యలు తీసుకోండి. | |
| 2. | హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల మధ్య సమతుల్యత వున్నదా? అదే విధంగా నూతన పెట్టుబడులు మరియు నిర్వహణ యాజమాన్యం/సేవల్లో కూడా సమతుల్యత పాటించారా? | | | - వివిధ రకాల పెట్టుబడుల మధ్య తేడాలను గుర్తించే విధంగా గణాంకాల తయారీ మరియు నివేదనలను ప్రోత్సహించండి.<br>- ప్రస్తుత ఖర్చు మరియు ఒ&ఎం బడ్జెట్‌లు ప్రగతిశీలకంగా వుండేవిధంగా అంచనాలు తయారు చేయండి. | |
| 3. | వ్యాధులు, మరణాలను తగ్గించడం మరియు నీటిసరఫరా మెరుగు పరచే విషయంలో ఈ నూతన బడ్జెట్ కేటాయింపులు న్యాయం చేస్తున్నాయా? (మరియు కేవలం మౌలిక సదుపాయాలను నిర్మించడమే కాకుండా) | | | - డయేరియా, నీటి నాణ్యత, కాలుష్య స్థాయిలపై ఒక ప్రాథమిక సూచికలను సేకరించండి. ఇవన్నీ కూడా తగిన ప్రమాణాల్లో వుండాలి.<br>- ఆరోగ్యం మరియు పర్యావరణ ఫలితాలకు సంబంధించి పారిశుద్ధ్యంపై వాస్తవిక వ్యయాన్ని అంచనా వేయండి.<br>- పబ్లిక్ ఆడిట్‌లలో ఫలిత సూచికలను కూడా కలపండి. | |
| 4. | ప్రభుత్వేతర వనరులు మంచి ఫలితాలనిస్తున్నాయా? (వనరులను ప్రైవేటు సెక్టార్, ఎన్‌జిఒ, గృహస్తులు మరియు కమ్యూనిటీనుంచి సేకరించారా?) | | | - వివిధ భాగస్వాములు క్రమానుగతంగా యిచ్చే సహాయంపై గణాంకాలు తయారు చేయండి.<br>- స్థానిక యాజమాన్యం కోసం ప్రైవేటు సెక్టార్, బ్యాంకులు, ఎన్‌జిఒలు, గృహయజమానులు, కమ్యూనిటీలనుంచి మరింతగా పెట్టుబడులు వచ్చేందుకు తగిన చర్యలు తీసుకోండి. | |

# ఎస్ఎసిఒఎస్ఎఎన్ రోడ్ మ్యాప్ 2015
## యు- అసంతృప్తి
## ఎస్-సంతృప్తి

| వరుస సంఖ్య | సంక్లిష్ట మైలురాయి | యు | ఎస్ | ఆచరణ సంకేతాలకు సలహాలు | దేశ కార్యాచరణ ప్రణాళిక 2009-11 |
|---|---|---|---|---|---|
| 5. | సేవలకోసం రూపొందించిన టారిఫ్‌లు, యూజర్ చార్జ్‌లు, సేవలందించడానికి తగిన విధంగా వున్నాయా? | | | - పారిశుద్ధ్య సేవల ఖరీదును ఆడిట్ చేయించండి.<br>- ప్రస్తుత వసూళ్ళను, వృద్ధి సంభావ్యతను మరియు నూతన ఆదాయ వనరులను గుర్తించండి.<br>- నిర్వహణ, యాజమాన్యం కోసం బడ్జెట్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి వీలుగా ఒక ప్రణాళికను తయారు చేయండి. | |
| 6. | మొత్తం ఖర్చును భరించలేని వారికోసం లక్షిత ప్రోత్సాహకాలు/మద్దతు వంటివి వున్నాయా? | | | - పేదరికంపై ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు/సబ్సిడీలు అందించాల్సిన వర్గాలవారిని గుర్తించండి.<br>- గుర్తించిన వర్గాల వారికి అందజేసిన ప్రోత్సాహం/మద్దతు మొత్తం మరియు అది వారికి చేరిన విధానాన్ని నమోదు చేయండి.<br>- ఇటువంటి ప్రోత్సాహకాలు/మద్దతు వల్ల వాస్తవంగా లబ్ది పొందుతున్నవారి వివరాలను అధ్యయనం చేయండి. అంటే ఇందులో ఎంతమేర దుర్వినియోగమయిందో తెలుసుకోవాలి.<br>- మెరుగుదలకోసం ఒక ప్రణాళికను తయారు చేయండి. | |
| ఇ | **పరిశీలన మరియు సుస్థిర మార్పు** | | | | |
| 1. | ప్రస్తుత పురోభివృద్ధి గణన సూచికలు పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన వేగాన్ని సూచిస్తున్నాయా? (మరుగుదొడ్లు మరియు ఇతర భౌతిక వనరులను మాత్రమే గణించడం కాకుండా ఆరుబయలు మలవిసర్జన ఏమేరకు తగ్గింది లేదా మొత్తం పారిశుద్ధ్య సౌకర్యం అందుబాటులోకి వచ్చిన కమ్యూనిటీలు/నివాసితుల వివరాలు, కేవలం ఆర్థిక కేటాయింపులు మాత్రమే కాకుండా ఆరోగ్యం,పర్యావరణ సమస్యలు ఏమేరకు పరిష్కరించబడినాయో గణించారా?) | | | - సూచికలను మరియు డాటా సేకరణ విధానాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షించండి. మనం నిజంగా మరుగుదొడ్లు, అందులోని బేసిన్‌లను మాత్రమే గణిస్తున్నామా? అమలు పరచేవారి నివేదికలు పక్షపాతంతో కూడుకొని వున్నాయా?<br>- సరళమైన సూచికలతో నివేదికలు తయారు చేసేవిధంగా కమ్యూనిటీలకు శిక్షణనివ్వండి.<br>- భాగస్వాములు విభిన్నంగా ప్రవర్తించేందుకు ఏంచేయాలి? ఆరుబయలు మలవిసర్జన చేసేవారిని గణిస్తే సరిపోతుందా? లేక పారిశుద్ధ్యం అందుబాటులోకి వచ్చిన ప్రజలను కూడా గణించాల్సిన అవసరం వున్నదా?<br>- నిర్వహణా వ్యవస్థ ఆరోగ్యం మరియు పర్యావరణ ఫలితాలను కూడా దృష్టిలో వుంచుకుంటున్నదా? | |
| 2. | సుస్థిర ఫలితాలు సాధించేందుకు వీలుగా సంస్థలు మరియు భాగస్వాములకు కోశ మరియు ఆర్థికేతర ప్రోత్సాహకాలు అందించే వెసులుబాటు వున్నదా? | | | - పారిశుద్ధ్య సూచికలకనుగుణంగా పనిచేస్తున్న కమ్యూనిటీలు మరియు ప్రభుత్వాలకు నగదు అవార్డులను ఏర్పాటు చేయాలి.<br>- భాగస్వాములను సమీకరించేందుకు వీలుగా గణాంకాలను సేకరించి ప్రచురించండి. మంచి పనితీరు ప్రదర్శించినవారికి గుర్తింపు, శిక్షణ మరియు నగదు ప్రోత్సాహకాలందించాలి. | |

# ఎస్ఎసిఒఎస్ఎఎన్ రోడ్ మ్యాప్ 2015
## యు- అసంతృప్తి
## ఎస్-సంతృప్తి

| వరుస సంఖ్య | సంక్లిష్ట మైలురాయి | యు | ఎస్ | ఆచరణ సంకేతాలకు సలహాలు | దేశ కార్యాచరణ ప్రణాళిక 2009-11 |
|---|---|---|---|---|---|
| 3. | ప్రజల అలవాట్లలో మరియు ప్రవర్తనల్లో వచ్చే సుస్థిర మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలించే వ్యవస్థలున్నాయా? | | | - ప్రజల ప్రవర్తనల్లో మార్పులను గణించడానికి కమ్యూనిటీలు మరియు స్థానిక ప్రభుత్వాలను ప్రోత్సహించండి.<br>- ఉపశమన చర్యలు, మరమ్మతులు మరియు నిర్వహణా సేవలకోసం అవసరమైన సంస్థాపరమైన మద్దతు మరియు నిధుల కేటాయింపులు జరపండి. | |
| 4. | నిర్వహణ మరియు నియంత్రణ కోసం సంస్థాపరమైన బాధ్యతల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు లేదా అతివ్యాప్తి ఏమైనా వున్నాయా? ఉదాహరణకు ఆరోగ్య సంస్థలు (ఆరోగ్య పలితాలు) విద్య (పాఠశాల పారిశుధ్యం), పర్యావరణం (మురుగునీరు, భూమి మరియు నీటి వనరుల పరిరక్షణ) | | | - నిర్వహణ మరియు నియంత్రణకు సంబంధించిన సంస్థల వివరాలు మరియు వాటి విధులు - లోపాలను మరియు అతివ్యాప్తులను గుర్తించండి. వ్యవస్థను సక్రమంగా నడిపేందుకు చర్యలు తీసుకోండి.<br>- నియంత్రణ వైపల్యాలు మరియు అడ్డంకులు ఎదురయ్యే పరిస్థితులను గుర్తించి వాటిని ముందుగానే నిరోధించడం లేదా వాటిని పరిష్కరించడం చేయాలి.<br>- వివిధ విభాగాలకు చెందిన రోజువారీ కార్యకలాపాల్లో పారిశుద్ధ్యాన్ని ప్రధాన స్రవంతిలో వుంచాలి. | |
| 5. | ప్రవర్తనలకు సంబంధించి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడంలో లేదా పురోభివృద్ధి సాధనలో లేదా పైవిధానాల నిర్వహణలో మరియు పారిశుద్ధ్య పలితాల సాధన విషయంలో వివిధ సంస్థలు మరియు ప్రాంతాల మధ్య సంబంధాలు మరియు నెట్‌వర్క్‌లు వున్నాయా? | | | - ప్రభుత్వ సంస్థల యంత్రాంగాల మధ్య పరస్పర మద్దతును, భాగస్వామ్యాన్ని మరియు సాధించిన విజయాల నిర్వహణను ప్రోత్సహించండి.<br>- పారిశుద్ధ్య రంగంలో దేశవిదేశాల్లో పనిచేస్తున్న భాగస్వాములు, కమ్యూనిటీ గ్రూపులు, పౌర సమాజ గ్రూపులను మరియు నెట్‌వర్క్‌లను గుర్తించి మద్దతివ్వండి. | |